నీళ్లొదిలి చేతులు దులుపుకుంటే సరిపోదు

- పంటలు ఎండాయి.. రైతులకు నష్టపరిహారం ఇవ్వండి
- 'దేవన్నపేట' మీ క్రెడిట్ కాదు
- కేసీఆర్ హయాంలోనే పూర్తి
- ఆలస్యంగా ప్రారంభించి సంబురాలెందుకో చెప్పాలి
- మా పోరాటంతోనే నీళ్లొదిలారు..
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

దేవరుప్పుల, మార్చి 28 : దేవన్నపేట పంప్‌హౌస్‌లో మోటర్లను ఆన్ చేసి నీళ్లొదిలి చేతులు దులుపుకుంటే సరిపోదని, సకాలంలో నీళ్లివ్వకే పంటలు ఎండిపోయాయని, వెంటనే రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆగ్ర హం వ్యక్తంచేశారు. జనగామ జిల్లా దేవరుప్పుల మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. 'యాసంగి పంటలు ఎండి రైతులు గోస పడుతుంటే ఆలస్యంగా మంత్రులు వచ్చి పంపులు ఆన్ చేసి సంబురాలు చేసుకోవడమేంటని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో పూర్తయిన దేవన్నపేట ప్రాజెక్ట్‌ను 14 నెలల క్రితమే ప్రారంభించాల్సి ఉండగా ఈ ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ పోరాటాల ఫలితంగా మంత్రులు వచ్చి నీటినొదిలారని పేర్కొన్నారు. ఏ గ్రామం వెళ్లినా ఎండిన పంటలే దర్శనమిస్తున్నాయని, దేవాదుల నీటి కోసం తామంతా కొట్లాడామని గుర్తు చేశారు. మంత్రులు ఆర్భాటంగా ప్రారంభించినా ఆ క్రెడిట్ తమకే దక్కుతుందని చెప్పారు. దేవాదుల నీటిని ఏడాది మొత్తం పంపింగ్ చేసే సామర్థ్యమున్నా, గత 14 నెలులుగా ప్రభుత్వం, మంత్రుల అవగాహనారాహిత్యం వల్ల రైతులు భారీగా నష్టపోయారని మండిపడ్డారు.

మూడెకరాలు.. రోజుకు పది ట్యాంకర్లు

రాజన్న సిరిసిల్ల, మార్చి 28 (నమస్తే తెలంగాణ): ఇక్కడ పొలంలో ట్యాంకర్‌తో నీళ్లు పడుతున్న రైతు పేరు సార్గు హనుమయ్య. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం తాడూరు గ్రామానికి చెందిన ఈయనకు ఎకరన్నర సొంత భూమి ఉండగా, మరో ఎకరన్నర కౌలుకు తీసుకున్నాడు. పోయిన యాసంగిలో వేసినట్టే ఈ యాసంగిలో వరి సాగుచేశాడు. అయితే, ఈసారి మానేరు వాగుకు నీళ్లు రాకపోవడం వల్ల భూగర్భజలాలు అడుగంటి హనుమయ్య ఆశలు ఆవిరయ్యాయి. చేతికొచ్చే వేళ ఎండుతున్న పంటను కాపాడుకునేందుకు రోజూ ట్యాంకర్లతో నీళ్లను తెస్తూ పంటకు పోస్తున్నాడు. ఒక్కో ట్యాంకర్ రూ.800 కాగా, రోజుకు పది ట్యాంకర్లకు గానూ రూ.8 వేలు ఖర్చు చేస్తున్నాడు. ఇలా ఇప్పటి వరకు రూ.50 వేలు నీటికే ఖర్చుకాగా, మొత్తం రూ.90 వేల పెట్టుబడి అయ్యిందని హనుమయ్య వాపోతున్నాడు.

సాగునీటి కోసం భగీరథ ప్రయత్నం

సాగునీటి కోసం అన్నదాతలు భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేటకు చెందిన ఎనుగందుల మల్లారెడ్డి తనకున్న ఐదెకరాల పంటకు సాగునీరు అందించేందుకు అష్టకష్టాలు పడుతున్నాడు. ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఇటాచీ మిషన్‌ను తెప్పించి బావిలో పూడిక తీయిస్తున్నాడు. ఎండలు ముదురుతున్న కొద్దీ భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో నీరందక పంటలు ఎండి పోయాయని మల్లారెడ్డి తెలిపాడు. చెలుక పక్కనే చెరువు ఉన్నా బావిలో నీరు మాత్రం ఊరడం లేదని చెప్పాడు. బావిలో పూడికతీత కోసం రూ.3లక్షలు ఖర్చు చేసినట్టు తెలిపాడు. –చెన్నారావుపేట

కొత్త బోరు వేస్తే దుబ్బే పడింది..

ఈ కారుపోతే, మళ్లతాప పండవా.. అన్న ఆత్మవిశ్వాసంతో వ్యవసాయం చేస్తున్న జనగామ జిల్లా దేవరుప్పుల మండలం పెదమడూరుకు చెందిన మహిళా రైతు దుబ్బ పద్మకు ఎదురుదెబ్బలే తగులుతున్నాయి. ఈ యాసంగి తనకున్న రెండు బోర్లకింద ఐదెకరాలు నాటు పెట్టాలనే సంకల్పంతో ఐదు బస్తాల ఒడ్లు నారుపోసింది. నారు పెరిగేలోపే నీటి ఎద్దడి రావడంతో పారదనే అనుమానంతో రెండెకరాలే నాటుపెట్టింది. నెల రోజుల నుంచి రెండు బోర్లు ఆగిపోస్తున్నాయి. ఎట్లయినా నాటు పెట్టిన కాడికి పంట పండించాలనే మొండిపట్టుతో వారం రోజుల క్రితం రూ.35వేలు పెట్టి కొత్త బోరు వేస్తే దుబ్బ కొట్లాడింది. నీళ్లు పడలే. పొలం ఎండిపోతుండటంతో మరో కొత్త బోరు వేయాలని సంకల్పించింది. శుక్రవారం ఒకరిని పిలిచి కొబ్బరికాయతో బోర్ పాయింట్ చూపించింది. అతను చూపిన పాయింట్‌లో మరోసారి భగీరథ యత్నం చేయడానికి దుబ్బ పద్మ శ్రీకారం చుట్టింది. – దేవరుప్పుల

ఎండిన వరిపొలం.. రైతన్నకు భారం

వరంగల్ జిల్లా గీసుగొండ మండలం విశ్వనాథపురం గ్రామానికి చెందిన గుగులోత్ రాజు తనకున్న ఎకరం 10 గుంటల భూమిలో వరి సాగు చేశాడు. పంట చేతికొచ్చే సమయంలో నీళ్లు లేక ఎండిపోయింది. పదేండ్లలో ఎప్పుడూ సాగు నీళ్లకు కరువు రాలేదని, పంటలు ఎండిపోలేదని, బావుల అడుగు చూడలేదని రాజు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పుడు మళ్లీ నీటి గోస వచ్చింది. ఎకరంలో ఉన్న మక్కజొన్న సగం ఎండిపోయేలా ఉంది.. పొలం కాడికి పోబుద్ధి ఐతలేదు. పంట పశువులకు మేతైంది. రూ.80వేల వరకు పెట్టుబడి పెట్టి నష్టపోయిన. బావిలో ఉన్న కొద్ది నీళ్లను మక్కజొన్నకు పారిద్దామంటే లో వోల్టేజీ సమస్యతో మోటర్లు అందుకుంటలేవు. ప్రభుత్వం ఎండిపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలె. – గీసుగొండ

రాత్రి కరెంట్ తెచ్చిన గోస

- పొట్ట దశకు వచ్చిన వరికి నీళ్లు పెట్టేందుకు అర్ధరాత్రి వెళ్లిన రైతు
- తేలుకాటుతో నరకయాతన

కోనరావుపేట, మార్చి 28: రైతులకు మళ్లీ కరెంట్ కష్టాలు మొదలయ్యాయి. పొద్దంతా కరెంట్ సరిగ్గా ఉండక రాత్రిపూట పొలాలకు వెళ్లాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఓ రైతు రాత్రిపూట పొలానికి కరెంట్ పెట్టేందుకు వెళ్లి తేలుకాటు బారిన పడి నొప్పి భరించలేక నరకయాతన అనుభవించాడు. కోనరావుపేటకు చెందిన పని గంగరాం (46) తనకున్న మూడెకరాల్లో వరి సాగు చేశాడు. ఇప్పుడు పంట పొట్టదశకు రావడంతో కంటికిరెప్పలా కాపాడుకుంటున్నాడు. పొద్దంతా కరెంట్ ఉండక పోవడంతో గురువారం అర్ధరాత్రి 12గంటలకు పొలం వద్దకు వెళ్లాడు. అక్కడే తేలు కుట్టడంతో నొప్పి భరించలేక అల్లాడిపోయాడు. వెంటనే 108 అంబులెన్స్‌కు ఫోన్ చేశాడు. గంగారాంను సిరిసిల్ల ఏరియా దవాఖానకు తరలించి, చికిత్స అందించారు. పొద్దంతా కరెంట్ లేకపోవడంతోనే రాత్రిపూట వెళ్లినట్టు తెలిపాడు.

రుణమాఫీ కోసం రోడ్డెక్కిన రైతన్న

రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు రోడ్డెక్కారు. నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి సొసైటీ కార్యాలయం ఎదుట శుక్రవారం ఆందోళనకు దిగారు. కొల్లాపూర్–పెబ్బేరు రహదారిపై కొండూరు, మల్లేశ్వరం, మంచాలకట్ట, మాధవస్వామినగర్, ఎంగంపల్లి తండా, రామాపురం, సోమశిలకు చెందిన 200 మంది కర్షకులు గంటన్నరసేపు బైఠాయించారు. సొసైటీ కార్యాలయంలో మహాజనసభ కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. పెంట్లవెల్లి సొసైటీలో ఒక్క రూపాయి కూడా మాఫీ కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. – పెంట్లవెల్లి

కొర్రీల్లేకుండా ధాన్యం కొనాలని రాస్తారోకో

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో కొర్రిల్లేకుండా ధాన్యం కొనాలని రైతులు రోడ్డెక్కారు. అద్దంకి–నార్కెట్‌పల్లి రహదారిపై గురువారం రాస్తారోకో చేశారు. నల్లగొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో తాలు, తేమ పేరుతో అధికారులు కొర్రిలు పెడుతున్నారని మండిపడ్డారు. ఆర్డీవో వై.అశోక్‌రెడ్డి పీఏసీఎస్ కేంద్రాన్ని సందర్శించి సమస్యను పరిష్కరిస్తామని హామీనివ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. – తిప్పర్తి

రుణమాఫీ చేస్తేనే లోన్ సెటిల్‌మెంట్

కాంగ్రెస్ సర్కారు హామీనిచ్చినట్టుగా రుణమాఫీ చేస్తేనే లోన్‌సెటిల్‌మెంట్ చేస్తామని రైతులు బ్యాంకు అధికారులకు తేల్చిచెప్పారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని సత్తనపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఎస్‌బీఐ అధికారులు వన్‌టైం లోన్‌సెటిల్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. పంట రుణాలను సీఎం రేవంత్‌రెడ్డి కడతానని హామీ ఇచ్చారని, తాము లోన్ సెటిల్‌మెంట్ చేసుకోబోమని పలువురు రైతులు తేల్చిచెప్పారు. సెటిల్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించిన బ్యాంకు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. – ఖానాపూర్ రూరల్

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

నెం. Y/C.432/e-Auction/HYB/2025, తేది: 28-03-2025

హైదరాబాద్ డివిజన్ కమర్షియల్ ఎర్నింగ్ కాంట్రాక్టుల కొరకు ఇ–వేలాన్ని అమలు చేసింది. ఇ–వేలం షెడ్యూల్ దిగువనీయబడినది:

క్ర. సం.	కేటగిరి	క్యాటలాగ్ నెం.	వివరాలు	వేలం తేది	వేలం ప్రారంభ సమయం	వేలం ముగింపు సమయం
1	PnU-HYB-KRNT-WRL-19-25-2 (Pay and Use-Lounges/ Waiting / Retiring/ Cloak Rooms)	HYB-DORM-KRNT	కర్నూలు సిటి రైల్వే స్టేషన్ మెయిన్ స్టేషన్ బిల్డింగ్ మొదటి అంతస్తులో రిటైరింగ్ రూమ్స్/ డార్మిటరి అభివృద్ధి నిర్వహణ	11.04.2025	11.00	11.30
2	పార్సిల్	HYB-Parcels - 10	రైలు నెం. 1) 17652 (FSLR-1) 2) 17653 (FSLR-1) 3) 16353 (FSLR-1, FSLR-2 & RSLR-1) 4) 22715 (FSLR) 5)17028 (FSLR-1 & FSLR-2) 6) 19714 (FSLR) 7) 07053 (TOD) (FSLR-1)	14.04.2025	10.00	12.00

A0403 సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్.

'పాలమూరు'కు అనుమతివ్వలేం

- న్యాయ వివాదం నేపథ్యంలో డీపీఆర్‌ను వెనక్కి పంపించాం
- పార్లమెంట్‌లో కేంద్ర జల్‌శక్తి శాఖ సహాయ మంత్రి వెల్లడి

హైదరాబాద్, మార్చి28 (నమస్తే తెలంగాణ): కోర్టులో న్యాయ విచారణ కొనసాగుతున్నందున పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి అనుమతులు ఇవ్వలేమని, ఈ నేపథ్యంలోనే డీపీఆర్‌ను వెనక్కి పంపామని కేంద్ర జల్‌శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్‌భూషణ్ దరి వెల్లడించారు. ఈ మేరకు పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిచ్చారు. పీఆర్ఎల్ఐఎస్‌ను జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం ఏదైనా ప్రతిపాదన పంపిందా? ఒకవేళ పంపితే దానికి సంబంధించిన వివరాలేమిటి? ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం తీసుకున్న చర్యలు ఏమిటి? అని ఎంపీ ప్రశ్నించారు. దీనికి కేంద్ర మంత్రి స్పందిస్తూ, జాతీయహోదా కావాలని తెలంగాణ ప్రభుత్వం గతంలోనే డిమాండ్ చేసిందని వెల్లడించారు. ప్రాజెక్టు డీపీఆర్‌ను కూడా అనుమతుల కోసం కేంద్ర జల కమిషన్ (సీడబ్ల్యూసీ)కి పంపించిందని గుర్తుచేశారు. అయితే, ప్రాజెక్టుకు కేటాయించిన కృష్ణా జలాలపై ట్రిబ్యునల్‌లో విచారణ కొనసాగుతున్నదని, ఈ నేపథ్యంలో ప్రాజెక్టు టెక్నో ఎకనామిక్ రిపోర్ట్‌ని పరిగణనలోకి తీసుకోవడం సాధ్యం కాదని వెల్లడించారు. అందుకే అనుమతులివ్వకుండా డీపీఆర్‌ను గత డిసెంబర్‌లోనే తిప్పిపంపినట్టు వెల్లడించారు.

బోర్డు ఉన్నట్టా..? లేనట్టా?

- వాటర్ రిలీజ్ ఆర్డర్లు ఇవ్వని కేఆర్ఎంబీ
- మీరే తేల్చుకోవాలని ఇరు రాష్ట్రాలపై భారం..
- సాగర్ నుంచి యథేచ్ఛగా దోచుకుంటున్న ఏపీ
- చెప్పినా చెవికెక్కించుకోని కాంగ్రెస్ సర్కారు..
- నిలువరించే యత్నమే చేయని యంత్రాంగం
- సాగర్ ఆయకట్టు కింద పంటలు ప్రశ్నార్థకం..!

హైదరాబాద్, మార్చి 28 (నమస్తే తెలంగాణ): కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ) ఉనికిలో ఉన్నదా? లేదా? ఉంటే ఏం చేస్తున్నది? కుడికాలువ ద్వారా ఏపీ యథేచ్ఛగా నీళ్లను తరలించుకుపోతుంటే ఎందుకు మౌనం వహిస్తున్నది? ఇదీ తెలంగాణ ఇరిగేషన్ అధికార యంత్రాంగం, రైతులు వేస్తున్న ప్రశ్నలు. బోర్డు నిర్వాకం వల్ల రిజర్వాయర్ మొత్తం ఖాళీ అయిపోయి ఇప్పుడు రాష్ట్రంలో పంటలు ఎండిపోయే దుస్థితి నెలకొన్నది. కృష్ణా బోర్డు ఏపీకి వంతపాడుతూ తెలంగాణను ఎండబెడుతున్నదని రైతాంగం మండిపడుతున్నది.

ఏపీకి వంతపాడుతూ..

తెలుగు రాష్ట్రాల మధ్య నీటివాటాలను తేల్చడం, ప్రాజెక్టుల ఔట్‌లెట్ల నుంచి ఆ మేరకు నీటి విడుదలను పర్యవేక్షించడం కేఆర్ఎంబీ విధి. కానీ ఈ ఏడాది ఎక్కడా ఆ పని చేయలేదు. నీటివాటాలను రాష్ట్రాలే తేల్చుకోవాలని చేతులెత్తేసింది. నీటివిడుదలనూ పర్యవేక్షించిన దాఖలాల్లేవు. కోటాకు మించి ఏపీ జలాలను తరలిస్తున్నా, ఆ రాష్ట్రాన్ని నిలువరించాలని తెలంగాణ లేఖలపై లేఖలు రాసినా ఏమాత్రం చలనం లేకుండాపోయింది. వాస్తవంగా సాగర్ డ్యామ్ కేంద్ర సాయుధ బలగాలు (సీఆర్పీఎఫ్)చేతిలో ఉన్నది. డ్యామ్‌పై ఎవరు అడుగు పెట్టాలన్నా, హెడ్ రెగ్యులేటరీ గేట్లను తెరవాలన్నా, మూయాలన్నా తమ అనుమతి అవసరమని ఈ ఏడాది జనవరి 17న బోర్డు వెల్లడించింది. బోర్డు అనుమతి ఉత్తర్వులు ఉంటేనే ఎవరినైనా సరే డ్యామ్‌పైకి అనుమతించాలని సీఆర్పీఎఫ్ బలగాలకూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కానీ రివర్ బోర్డు గత ఆదేశాలన్నింటినీ తుంగలో తొక్కింది. సాగర్ కుడికాలువ గేట్లను ఏపీకి అప్పగించినట్లుగా తెలుస్తున్నది. ఏపీ అధికారులు నిరాటంకంగా గేట్లను ఆపరేట్ చేస్తూ సాగర్ జలాలను తరలించుకుపోతున్నారు. అయినప్పటికీ ఏపీకి వంతపాడుతూ బోర్డు ఏమాత్రం ఉలుకూ పలుకుండా ఉండిపోయింది.

నీటి విడుదలకు ఉత్తర్వులేవీ?

ట్రిబ్యునల్ కేటాయింపులు లేని నేపథ్యంలో ప్రతి నీటి సంవత్సరం అంటే జూన్ నుంచి మే 31 వరకు ఉమ్మడి రిజర్వాయర్లలో నీటినిల్వలను ఏ రాష్ట్రం ఏ మేరకు వినియోగించుకోవాలనేది కేఆర్ఎంబీ ఆధ్వర్యంలోని త్రిసభ్య కమిటీ నిర్ణయిస్తుంది. రాష్ట్రాల డిమాండ్లను, అందుబాటులో ఉన్న నీటినిల్వలను పరిగణనలోకి తీసుకొని ఇరు రాష్ట్రాలకు నీటివాటాలు కేటాయిస్తుంది. కానీ ఈ ఏడాది యాసంగి సీజన్ అక్టోబర్‌లో ప్రారంభమైన నాటి నుంచి రివర్ బోర్డు ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. సాగర్ జలాశయం నిల్వలు అడుగంటే దశలో బోర్డు హడావుడి చేసింది. అప్పటికీ త్రిమెంబర్ కమిటీని ఏర్పాటు చేయకుండా, కేవలం ఫిబ్రవరి 27వ తేదీన చివరి సారి అత్యవసర సమావేశాన్ని నిర్వహించింది. ఇరు రాష్ట్రాలే వివాదాలు లేకుండా వినియోగించుకోవాలని తన బాధ్యత నుంచి తప్పుకుని చేతులు దులుపుకుంది. అప్పటికే ఏపీ దాదాపు కోటాకు మించి జలాలను కుడికాలువ ద్వారా తరలించుకుపోయింది. ఎవరికి ఎంత అవసరం ఉంటుందో ప్రతి 15 రోజులకోసారి భేటీ కావాలని, ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఇరు రాష్ట్రాలకు సూచించి బోర్డు సమావేశాన్ని ముగించింది.

అడిగినా స్పందించదు..

రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు నోరు మెదపకపోవడం, బోర్డు అడ్డు చెప్పకపోవడంతో కృష్ణాజలాల తరలింపులో ఈ ఏడాది ఏపీ సర్కారుకు అడ్డూఆదుపు లేకుండా పోయింది. సాగర్ కుడి కాలువ కింద ఏపీకి వాస్తవంగా 132 టీఎంసీల కేటాయింపు ఉంది. కానీ ఇప్పటివరకే 185 టీఎంసీల కృష్ణా జలాలను మళ్లించింది. ఫిబ్రవరి 27న నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఈ విషయమై చర్చ జరిగింది. ఆ సందర్భంగా కుడికాలువ నుంచి రోజుకు 5000 క్యూసెక్కులనే డ్రా చేయాలని బోర్డు చైర్మన్ నిర్ణయించారు. కానీ ఏపీ ఇప్పటికీ తగ్గించలేదు. శుక్రవారం సాయంత్రానికి సైతం ద్వారా రోజుకు 6700 క్యూసెక్కులను డ్రా చేస్తుండటం గమనార్హం. దీనిపై ఏపీ అధికారులు ఫోన్ చేసినా స్పందించడం లేదని, వెంటనే సమావేశం ఏర్పాటు చేయాలని బోర్డు అధికారులను డిమాండ్ చేసినా చైర్మన్ నిమ్మకనీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని రాష్ట్ర అధికారులు వాపోతున్నారు. అదీగాక నీటి పంపకం విషయాన్ని మీరే తేల్చుకోవాలంటూ బోర్డు చైర్మన్ చేతులెత్తేశారని అంటున్నారు.

ప్రశ్నించని కాంగ్రెస్ సర్కారు..

ఏపీ బరితెగింపునకు, బోర్డు వ్యవహారశైలికి తెలంగాణ కాంగ్రెస్ సర్కారు వైఫల్యమే కారణమని ఇటు అధికారులు, అటు రైతుల నుంచి విమర్శలు ఎదురవుతున్నాయి. వాస్తవంగా ఏపీ కోటాకు మించి జలాలను తరలించుకుపోతున్నదని రాష్ట్ర అధికారులు నవంబర్ నెల నుంచే అటు బోర్డుకు, ఇటు తెలంగాణ ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకొస్తున్నారు. పదుల సంఖ్యలో లేఖలు కూడా రాశారు. ఏపీని అడ్డుకోవాలని ఉన్నతాధికారులు నేరుగా బోర్డు చైర్మన్‌ను ఇటీవల కలిశారు. దాదాపు 15 రోజులు గడిచిపోయాయి. అయినా సర్కారులో చలనం లేకుండా పోవడం గమనార్హం. తెలంగాణ సర్కారు నిర్లిప్తత వల్ల ఏపీ ఇప్పటికే సాగర్ రిజర్వాయర్‌ను ఖాళీ చేయగా, ఎడమ కాలువ ఆయకట్టు కింద పంటలు ఎండిపోయే దుస్థితి తలెత్తింది. వేసవిలో తాగునీటికి ప్రమాదం ఏర్పడింది.

భారత జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ
(రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం)

01-04-2025 నుండి 31-03-2026 వరకు వర్తించు మందమర్రి (కి.మీ. 21.470) టోల్ ప్లాజా వద్ద వినియోగదారుల రుసుము (టోల్) రేట్లకు సంబంధించిన బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, MoRT&H ద్వారా 26-12-2022 తేదీనాటి S.O.No. 6067(E) ప్రకారం గెజిట్‌లో ప్రచురించబడిన రుసుము నోటిఫికేషన్ అనుసరించి మరియు NHAI యొక్క 20-03-2025 తేదీనాటి లేఖ నెం. 2623 ప్రకారం వినియోగదారుల రుసుము రేట్ల ఆమోదం ప్రకారం, తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లా, మందమర్రి మండలం, మందమర్రి గ్రామం సమీపాన, మందమర్రి టోల్ ప్లాజా (కి.మీ. 21.470) వద్ద NH-363 యొక్క కి.మీ. 00.000 నుండి కి.మీ. 42.000 వరకు (మంచిర్యాల-రేపల్లెవాడ సెక్షన్) ఉపయోగించుటకు వినియోగదారుల రుసుము దిగువ రేట్ల ప్రకారం ఉంటుంది:

వాహనం రకం	రాకపోకలకు రుసుము చెల్లింపు (సింగిల్ జర్నీ) (రూ.లలో)	రాకపోకలకు రుసుము చెల్లింపు (రోజువారీ పాస్) (రూ.లలో)	రాకపోకలకు రుసుము చెల్లింపు (ప్లాజా గల జిల్లా లోపల రిజిస్టర్ అయిన స్థానిక కమర్షియల్ వాహనాలు) (రూ.లలో)	స్థానిక వ్యక్తిగత రాకపోకలకు రుసుము చెల్లింపు (నెలవారీ పాస్) (రూ.లలో)
కారు, జీపు, వ్యాను లేదా తేలికపాటి మోటారు వాహనం	90	135	45	3050
లైట్ కమర్షియల్ వాహనం/తేలికపాటి గూడ్స్ వాహనం లేదా మినీ బస్	150	220	75	4930
బస్ లేదా ట్రక్ (రెండు యాక్సిల్స్)	310	465	155	10330
మూడు-యాక్సిల్ కమర్షియల్ వాహనాలు	340	505	170	11270
HCM లేక EMC లేక MAV (4 నుండి 6 యాక్సిల్స్)	485	730	245	16200
అతి భారీ వాహనాలు (ఏడు లేక అంతకుమించి యాక్సిల్స్)	590	885	295	19720

(i) టోల్ ప్లాజా నుండి 20 కి.మీ. దూరంలోపు నివాసితులై నాన్ కమర్షియల్ కొరకు రిజిస్టర్ అయిన మెకానికల్ వాహనం కలిగి ఉన్న వ్యక్తి కొరకు నెలవారి పాస్ రేటు 2025-26 సంవత్సరానికి రూ. 350.
(ii) కాలమ్ (4)లో తెలిపిన రుసుము రేట్లు సింగిల్ ట్రిప్ కొరకు మరియు టోల్ ప్లాజా గల జిల్లాలో నమోదైన కమర్షియల్ వాహనాలు (నేషనల్ పర్మిట్ క్రింద ప్రయాణించే వాహనాలు మినహా) కొరకు వర్తించును.

2. పైన తెలిపిన సెక్షన్ పబ్లిక్ ఫండ్స్ క్రింద అభివృద్ధి చేయబడినది (పైన తెలిపిన సెక్షన్ కమర్షియల్ ఆపరేషన్‌లో ఉంచుటకు కి.మీ. 42.000 పూర్తయిన IE సర్టిఫైడ్ మరియు HAM ప్రాతిపదికన 12-09-2019 తేదీనాటి అగ్రిమెంట్ నిబంధనల ప్రకారం అభివృద్ధి చేయబడినది). పైన తెలిపిన రేట్లు దిగువ తెలిపిన విధంగా మొత్తం పొడవు కి.మీ. 42.000 కొరకు వర్తించును:

క్ర. సం.	వివరాలు	పొడవు (కి.మీ.లలో)
1	రోడ్ పొడవు (బైపాస్ మరియు స్ట్రక్చర్ పొడవు మినహా, ఏదేని)	24.634
2	రూ. 10 కోట్ల కంటే ఎక్కువ వ్యయం బైపాస్ పొడవు (ఏవేని స్ట్రక్చర్స్ పొడవు మినహా)	16.237
	ప్రభావిత రోడ్ పొడవు (పైన తెలిపిన దానికి 1.5 సార్లు పరిగణించబడును)	24.3555
3	>60m స్ట్రక్చర్ మొత్తం పొడవు (రోడ్ మరియు బైపాస్‌పై)	1.1294
	>6.m స్ట్రక్చర్స్ కొరకు మళ్లించిన సమానమైన రోడ్ పొడవు (10x1.1294)	11.294
4	సమానమైన టోల్ చేయబడు రోడ్ పొడవు	60.283

3. పైన తెలిపిన టోల్ ప్లాజాలో దిగువ తెలిపిన విధంగా రాయితీ ఉంటాయి:
i) ఫాస్టాగ్‌తో అన్ని కేటగిరీల వాహనాల కొరకు చెల్లింపు సమయం నుండి 24 గంటలలోగా రిటర్న్ జర్నీ.
ii) అన్ని కేటగిరీల వాహనాల కొరకు చెల్లింపు తేదీ నుండి ఒక నెలలో 50 సింగిల్ జర్నీలు
iii) టోల్ ప్లాజా నుండి కి.మీ.20 దూరంలో స్థానిక నాన్-కమర్షియల్ వాహనం కొరకు క్యాలెండర్ నెలకు పాస్ రూ.350/-.
iv) టోల్ ప్లాజా గల జిల్లాలోపల రిజిస్టర్ అయిన కమర్షియల్ వాహనం (నేషనల్ పర్మిట్ క్రింద ప్రయాణించే వాహనాలు మినహా) (రాయితీ 50%)
4. మినహాయింపు గల వాహనాల జాబితా GSR 950 (E) ద్వారా 03-12-2010 తేదీనాటి రుసుము రూల్స్‌కు సవరణ ఇవ్వబడినది.
5. అనుమతించబడిన లోడ్ కంటే ఎక్కువ లోడ్ తీసుకువెళ్లే వాహనం NH రుసుము రూల్స్, 2008కు సవరణ మరియు దాని తదుపరి సవరణల ప్రకారం వర్తించు రుసుము రేట్ ప్రకారం చెల్లించాలి మరియు రహదారిని వినియోగించుటకు అదనపు లోడ్‌ను తొలగించవలెను.
6. NH-363 యొక్క మంచిర్యాల-రేపల్లెవాడ సెక్షన్ కొరకు ప్రాజెక్ట్ అంచనా క్యాపిటల్ వ్యయం రూ. 2001.19 కోట్లు.
7. గెజిట్‌లో ప్రచురించబడిన 26-12-2022 తేదీనాటి SO No. 6067(E) ద్వారా వినియోగదారుల రుసుము నోటిఫికేషన్, రేట్ల ఆమోదం కలిగిన 20-03-2025 తేదీనాటి NHAI లేఖను చూసేందుకు వెబ్‌సైట్ http://nhaitis.orgని దర్శించండి.
8. ఏదేని విచారణ మరియు/లేదా ఫిర్యాదులు/సలహాలు ఇచ్చుటకు సంప్రదించండి:

సమర్థ ప్రాధికారి, NHAI PIU-మంచిర్యాల
బ్లాక్ డి-7 (A&B), MCC కాలనీ, మంచిర్యాల జిల్లా, తెలంగాణ-504 208.
ఇమెయిల్: piumancherial@gmail.com, piumancherial@nhai.org, ల్యాండ్‌లైన్ నెం. 08736293077.

రహదారులే కాదు, జాతి నిర్మాణం కూడ